

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
శనివారం | 12 | జులై | 2025 ◆ పేజీలు : 5

విద్యార్థులకు మెనూ ప్రకారం

# నాణ్యమైన భోజనం అందించాలి

- శానిటేషన్, డ్రైడే ఫ్రైడే కార్యక్రమాల పరిశీలన
- జిల్లా పరిషత్ సీఈవో దీక్షారైన



**బోనకల్,జులై 11,(ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని ముష్టికుంట్ల గ్రామపంచాయతీని జిల్లా పరిషత్ సీఈఓ దీక్షారైన సందర్శించారు, గ్రామపంచాయతీలో శానిటేషన్, డ్రైడే

మిగతా 2 లో...







# సేంద్రీయ ఉత్పత్తుల వాడకం ఆరోగ్యకరం

## రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్,సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు

- వ్యవసాయంలో ఎరువులు, రసాయనాల వాడకం తగ్గించాలి
- సేంద్రియ మార్కెట్ ఏర్పాటుపై విస్తృత ప్రచారం కల్పించాలి
- సేంద్రియ మార్కెట్ నందు ప్లాస్టిక్ వాడకం నిషేధం
- ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో పర్యటించి సీసీ రోడ్లు,డ్రైన్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన, సేంద్రీయ మార్కెట్ ప్రారంభోత్సవం చేసిన మంత్రి తుమ్మల

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక సేంద్రీయ ఉత్పత్తుల వాడకం ఆరోగ్యకరమని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.మంత్రివర్యులు, శుక్రవారం నగర మేయర్ పునుకొల్లు నీరజ,అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లతో కలిసి ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధి 55వ డివిజన్ బ్యాంక్ కాలనీలో ముందుగా పర్యటించి మున్సిపల్ సాధారణ నిధులు 39.25 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం 54వ డివిజన్ విడిఓస్ కాలనీలో ఏర్పాటు చేసిన సేంద్రీయ మార్కెట్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ రసాయనాలు, పురుగుల మందు వాడకుండా సహజ వనరులను ఉపయోగించి సాగు చేసిన ఆహారపు ధాన్యాలు, పప్పు దినుసులు, కల్తీలేని పండ్లు,కూరగాయలు వినియోగదారులకు తక్కువ ధరలకు ఒకేచోట అందుబాటులో ఉంచడం కోసం మన రాష్ట్రంలోనే మొదటిసారిగా ఖమ్మం జిల్లాలో సేంద్రియ మార్కెట్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పర్యావరణ సంరక్షణ లక్ష్యంగా ఏర్పాటు చేసిన సేంద్రియ రైతు మార్కెట్ నందు ప్లాస్టిక్ కవర్లు వాడకం నిషేధించామని, ఇక్కడ జూట్ కవర్లు, బట్ట సంచులు అమ్మడానికి మహిళా సమాఖ్య కొరకు

మిగతా 2 లో...



2 లో..

# ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు పెంచడమే అంతిమ లక్ష్యం

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- జూలై 15 నాటికి ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాల పంపిణీ పూర్తి చేసి నివేదిక అందించాలి
- 100 శాతం విద్యార్థులకు ఆధార్ నెంబర్ జనరేట్ అయ్యేలా చూడాలి
- 95 శాతం పాఠశాలల్లో ఎఫ్.ఆర్.ఎస్. ద్వారా విద్యార్థుల హాజరు లక్ష్యంగా కృషి
- విద్యాశాఖపై సమీక్షించిన జిల్లా కలెక్టర్

# ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవం

## ముఖ్య అతిథి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి





**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** శుక్రవారం ఉదయం 11 గంటలకు ఐ.డి.ఓ.సి. ప్రాంగణంలోని మినీ కాన్ఫెరెన్స్ హాల్ లో ఏర్పాటుచేసిన 'ప్రపంచ జనాభా దినోత్సవం' కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి.కళావతి బాయి పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ.ప్రపంచ వ్యాప్తంగా జూలై 11న ప్రపంచ జనాభా దినోత్సవం జరుపుకుంటున్నారు . ఈ రోజ జనాభా పెరుగుదలను అదుపులో ఉంచవల్సిన ఆవశ్యకత గురించి, జనాభా పెరుగుదల సమస్యను పరిష్కరించదానికి,జనాభా పెరుగుదల వల్ల కలిగే పరిణామాలను చర్చించడానికి,అవగాహన కల్పించడంతో పాటు సామూహిక చర్యలు తీసుకోవడం గురించి వైద్య ఆరోగ్య సిబ్బందికి, ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని, చిన్న కుటుంబాల వల్ల ప్రకాశవంతమైన భవిష్యత్తు ఉంటుందని, జనాభా నియంత్రణ సామాజిక, ఆర్థిక అభివృద్ధికి మార్గమని, అధిక జనాభా వల్ల పర్యావరణానికి

మిగతా 2 లో...

కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో...

# ఫుడ్ పాయిజన్

- బయటనుంచి తీసుకువచ్చిన భోజనాన్ని విద్యార్థులకు అందించిన నిర్వాహకులు
- 10 మంది విద్యార్థులకు అస్వస్థత
- అధికారుల పర్యవేక్షణ లేకపోవడమే కారణం అంటున్న తల్లిదండ్రులు



**బోనకల్,జులై 11,(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని కస్తూరి బాలికల పాఠశాల హాస్టల్ లో విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు.కలుషిత ఆహారం తినడంతో దాదాపు

మిగతా 2 లో...

## ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవం



(మొదటి పేజీ తరువాయి...)
కూడా ముప్పు ఏర్పడుతుందని, జనాభా పెరుగుదల, పేదరికానికి దారి తీస్తుందని తెలిపారు.ఈ సంవత్సరం యునైటెడ్ నేషన్స్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ( యూ.ఎన్.డి.పి.) లో భాగంగా ఇచ్చిన నినాదం శరీరం, మనస్సు సిద్దంగా ఉన్నప్పుడే తల్లి కావడానికి సరైన సమయం'. ఈ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లి ఆడపిల్లలు సరైన వయసుకు వచ్చాక, జీవితంలో స్థిరపడ్డాక పెళ్లి చేసుకోవాలని, పెళ్లి తర్వాత భార్య భర్త లిద్దరు మంచి అవగాహనతో, పిల్లల కోసం చక్కని ప్లాన్ తో భవిష్యత్తును తీర్చి దిద్దుకోవాలని, ఎదిగి ఎదగని వయసులో పెళ్లి చేసుకొని, వెంటనే పిల్లల్ని కనడం వల్ల తల్లి ఆరోగ్యంతో పాటు పిల్లల ఆరోగ్యం కూడా సరిగ్గా ఉండదని, అనేక సమస్యలు చుట్టు ముడుతాయని ,బాగా చదువుకొని జీవితం పట్ల సరైన అవగాహన కలగాలంటే శారీరకంగా,మానసికంగా బాగా ఎదగాలని, అప్పుడే ఆరోగ్యవంతమైన పిల్లలకు జన్మ ఇవ్వవచ్చని, ఈ విషయంలో మహిళకు మగవాళ్లు అండగా నిలవాలని, అన్ని విషయాలలో సహకరించాలని, మహిళా ఆరోగ్యకముగా వున్నప్పుడే సమాజం చాలా ఆరోగ్యంగా వుంది అభివృద్ధి చెందుతుందని, జనాభా దినోత్సవం సందర్భంగా స్థిరమైన అభివృద్ధి, వనరుల సమాన ప్రాప్యత, పునరుత్పత్తి హక్కులు మరియు లింగ సమానత్వం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తామని, ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా మన దేశం మారుతున్నందున,ఆరోగ్యం, విద్య మరియు అందరికీ సమాన అవకాశాలను నిర్ధారించడం,మానవ హక్కుల కల్పన, లింగ సమానత్వం గిరించి కూడా ప్రజల్లో అవగాహన కల్పిస్తామని తెలిపారు.అధిక జనాభా వల్ల ఆరోగ్య రంగంపై ఒత్తిడి, వైద్య సిబ్బంది కొరత,ప్రాధమిక ఆరోగ్యసేవలపై ప్రభావం,వైద్య పరికరాల కొరత,బడ్జెట్ కొరత, బాధ్యతల విభజన లోపం,సేవల అసమతుల్యత, సీజనల్ వ్యాధుల నిర్వహణ,ఆర్థికంగా తక్కువ వర్గాలపై భారం మొదలైన అంశాల గురించి ఆర్థిక సామాజిక శాస్త్రవేత్తల తెలుపుతున్న విషయాల పట్ల కూడా అవగాహనా పెంచుతామని, అధిక జనాభా వల్ల నిరుద్యోగం, పేదరికం, వాతావరణ పరిసరాల కాలుష్యం, ఆరోగ్యం సమస్యలు కూడా పెరుగుతాయని,జనాభా అదుపులో, నియంత్రణలో వున్నప్పుడే కుటుంబం, సమాజం,దేశం అభివృద్ధి చెందుతుందని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి తెలిపారు.కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు,డా. వెంకటరమణ, డా. చందు నాయక్ రామారావు, డా.బిందుశ్రీ,డెమో సుబ్రహ్మణ్యం, స్టాటస్టికల్ ఆఫీసర్ నవీన్ కుమార్, డిప్యూటీ డెమో సాంబశివారెడ్డి,ఎన్.హెచ్.ఏం. ( డి.పి.ఏం.) దుర్గ,డి.డి.ఏం. నాగరాజ్,డా. కృష్ణ చైతన్య,సి.హెచ్.ఓ.రాజేశ్వరి దేవి,హెల్త్ ఎడుకేటర్ అన్వర్,శారద,డి.ఎస్.ఓ.వేణుమాధవ్, ప్రగతి, హెల్త్ సూపరవైజర్లు, నర్సింగ్ ఆఫీసర్లు,హెల్త్ అసిస్టెంట్లు ( ఆడ ), ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.అనంతరం జిల్లాలో ప్రభుత్వ ప్రసవాలు ఎక్కువగా ప్రోత్సహించిన హెల్త్ సూపర్వైజర్లు బి.మాధవి,పి.హెచ్. సి. సిబిలేడు, ఎం.హైమావతి, పి.హెచ్ సి.గంగారం, ఉత్తమ సర్జన్ డాక్టర్ అలివేలు, ఉత్తమ నర్సింగ్ అధికారి,ఎస్.లక్ష్మి, పి. పి.యూనిట్, డి.డి.ఎం. కృష్ణ మోహన్, డి.ఈ.ఓ. రాజేష్, ఉత్తమ ఆశ బి. ఆదిలక్ష్మి లకు ఉత్తమ అధికారులుగా ప్రశంశా పత్రాలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.బి. కళావతి బాయి అందజేశారు.

# సేంద్రీయ ఉత్పత్తుల వాడకం ఆరోగ్యకరం

(మొదటి పేజీ తరువాయి...)
ఒక స్టాల్ కేటాయించామని అన్నారు.రసాయనాలు, పురుగుల మందు వాడకపోవడం వల్ల సాగు ఖర్చు చాలా తగ్గుతుందని,వాతావరణం, భూగర్భ జలాల కాలుష్యం నుంచి కాపాడుతామని,అందరికీ ఆరోగ్య కరమైన పోషకాలు కలిగిన ఆహారం అందుతుందని అన్నారు.మన పూర్వీకులు సేంద్రియ సాగు ఉత్పత్తి పంటలు తినడం వల్ల చాలా కాలం పాటు ఆరోగ్యంగా ఉన్నారని మంత్రి అన్నారు.వ్యవసాయ దిగుబడి పెంచాలని రసాయనాలు, ఎరువుల వాడకం పెరగడం వల్ల ఉత్పత్తి చేసే పంటలలో నాణ్యత తగ్గి ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని అన్నారు. భారత దేశంలోనే అత్యధికంగా ఎరువులు,రసాయనాలను తెలంగాణ వాడుతున్నట్లు కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసిందని,ఎరువుల వాడకం మనం చాలా తగ్గించాలని ఆ దిశగా కృషి చేయాలని అన్నారు.ప్రస్తుతం మార్కెట్ లో సేంద్రీయ ఆహార పదార్థాలకు డిమాండ్ గణనీయంగా పెరిగిందని అన్నారు.ఎరువులు, రసాయనాలు వాడకుండా వ్యవసాయం చేసి ఉత్పత్తి చేసిన పంటలను నేరుగా మార్కెట్లో వినియోగదారులకు అమ్ముకోవడం ద్వారా రైతులకు అధిక లాభం లభిస్తుందని అన్నారు.ఆయిల్ పామ్ పంట సాగు చేసే రైతులకు ఎకరానికి 51 వేల రూపాయల సబ్సిడీ అందిస్తామని అన్నారు. అంతర పంటల ద్వారా మొదటి మూడు సంవత్సరాలు ఆదాయం లభిస్తుందని, వాతావరణ మార్పులు, వరదల బాధ, కోతుల బాధ ఈ పంటకు ఉండదని అన్నారు.ప్రజలు ఆరోగ్యంగా ఉండే పంటలను మనం సాగు చేయాలని అన్నారు. సేంద్రియ సాగు చేసే రైతులకు అవసరమైన సంపూర్ణ సహకారం ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. మహిళా సంఘాలు ఉత్పత్తి చేసే ఆహార పదార్థాలు కూడా ఇక్కడ విక్రయం జరిగేలా చూడాలని అన్నారు.దేశం మొత్తం మన రాష్ట్రంలో పండించిన పంట ఎగుమతి జరిగేలా చూడాలని అన్నారు.రైతులు భూసార పరీక్షలు నిర్వహించుకుని, మట్టికి తగిన విధంగా సాగు చేయాలని, అనవసర మందులు రసాయనాలు వాడవద్దని మంత్రి సూచించారు.ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ మంత్రి చొరవ కారణంగా ఖమ్మం నగరంలో సేంద్రియ రైతు బజార్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మూసివేసిన నాన్ వెజ్ మార్కెట్ నందు సేంద్రియ మార్కెట్ ఏర్పాటు చేశామని అన్నారు.రైతులు నేరుగా సేంద్రియ మార్కెట్ నందు రసాయనాలు, పురుగుల మందులు వాడకుండా పండించిన పంటను అమ్ముకునేందుకు వీలుగా ఏర్పాట్లు చేశామని అన్నారు.నగరంలో మొక్కలను నాటడం ద్వారా పచ్చని ఖమ్మం సాధ్యమవుతుందని, అదే విధంగా ప్రజలు సేంద్రియ మార్కెట్ నుంచి కొనుగోలు చేసి వాడటం వల్ల మంచి ఆరోగ్యం పొందుతారని, ఇక్కడ టీ, కాఫీ నుంచి కూరగాయల వరకు అన్ని అవసరమైనవి దొరుకుతాయని అన్నారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ కార్పోరేషన్ లో గత సంవత్సరం కాలంగా మూతబడిన నాన్ వెజ్ మార్కెట్ నందు సేంద్రీయ మార్కెట్ ఏర్పాటు చేశామని అన్నారు. సేంద్రియ పద్ధతులలో సాగుచేసే రైతులను ప్రోత్సహించేందుకు ఈ మార్కెట్ ఉపయోగ పడుతుందని అన్నారు.కార్పొరేటర్లు కార్పొరేషన్ పారిశుధ్య కార్మికుల ద్వారా సేంద్రీయ మార్కెట్ ఏర్పాటుపై ప్రజలకు తెలిసేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని అన్నారు.సేంద్రియ మార్కెట్ లో నాణ్యమైన ఆహార పదార్థాలు దొరుకుతాయనే విశ్వాసం ప్రజలలో కల్పించాలని అన్నారు. సేంద్రియ పద్ధతుల్లో సాగు చేసే రైతులు నేరుగా ఇక్కడ వచ్చి పంటలను అమ్ముకోవచ్చని, ఈ మార్కెట్ వల్ల వినియోగదారులకు సరసమైన ధరలకు పదార్థాలు దొరకడంతో పాటు రైతులకు కూడా మంచి లాభం వస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు,మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఎం.వి.మధుసూదన్,జిల్లా మార్కెటింగ్శాఖ అధికారి ఎం.ఏ.అలీం,మునిసిపల్ ఇఇ కృష్ణలాల్,ఖమ్మం అర్బన్ తహసిల్దార్ సైదులు, అగ్రి హార్టికల్చర్ సొసైటీ సలహాదారు నల్లమల వెంకటేశ్వర రావు,కార్పొరేటర్లు, ముత్తగూడెం సేంద్రీయ రైతు రామిరెడ్డి,కోయచలక సేంద్రీయ రైతు రామారావు, ప్రజాప్రతినిధులు, స ంబ ంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో ఫుడ్ పాయిజన్

(మొదటి పేజీ తరువాయి...)
10 మంది వరకు అస్వస్థతకు గురవగా..వారికి గుట్టుచప్పుడు కాకుండా చికిత్స అందించినట్లు సమాచారం తెలిసింది.ఈ ఘటన గురువారం రాత్రి జరిగినట్లు తెలుస్తున్నది.మండల కేంద్రంలో తాహసిల్దార్ కార్యాలయం దగ్గరలో కస్తూరిబా గాంధీ బాలికల హాస్టల్ ఉంది,గురువారం గురుపౌర్ణమి కావడంతో స్థానిక సాయిబాబా ఆలయం వద్ద నిర్వాహకులు మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు,అనంతరం మిగిలిన భోజనాన్ని రాత్రి కస్తూరిబా గాంధీ బాలికల హాస్టల్ లో విద్యార్థినిలకు అందించడంతో భోజనం తిన్న పలువురు బాలికలు కడుపులో నొప్పి,విరేచనాలు,వాంతులకు గురైనట్లు తెలిసింది.ప్రభుత్వం అన్నీ రకాల బయట నుంచి భోజనం తీసుకువచ్చి విద్యార్థులకు అందించడం ఏమిటో ఎవరికీ అర్థం కావడం లేదు,అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే ఈ ఘటన జరిగిందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు.మళ్లీ ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.విషయం తెలుసుకున్న తహసిల్దార్ మద్దెల రమాదేవి ఆర్ఐ నవీన్ కుమార్ తో కలిసి కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను సందర్శించి ఘటనకు సంబంధించి పూర్తి వివరాలతో పాటు విద్యార్థుల యొక్క ఆరోగ్య గురించి తెలుసుకున్నారు. ఘటనపై నివేదిక ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

(మొదటి పేజీ తరువాయి...)
కార్యక్రమములను పరిశీలించ డం జరిగింది, అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి పదవ తరగతి పాఠశాల ఉత్తీర్ణతా శాతం,పాఠశాల విద్యార్థులకు ఉపయోగపడు సైన్సు ల్యాబ్ ,మ్యాథమెటిక్స్ ల్యాబ్ మరియు డిజిటల్ క్లాస్ రూమ్స్ ను పరిశీలించారు,అనంతరం మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును విద్యార్థులను స్వయంగా అడిగి తెలుసుకుని వారికి కావలసిన వసతులను పరిశీలించారు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు సిబ్బందికి పరిశుభ్రతపై సూచనతోపాటు నాణ్యమైన,రుచికరమైన భోజనాన్ని పిల్లలకు మెనూ ప్రకారం అందించాలని ఆదేశించారు.అలాగే పాఠశాల ఆవరణలో వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటి కిచెన్ గార్డెన్ ను పరిశీలించి పిల్లలకు ఉపయోగపడే కూరగాయల మొక్కలను నాటాలని ఉపాధ్యాయులకు సూచనలు అందించారు. ఈ కార్యక్రమములో ఎంపీడీవో ఆర్ రమాదేవి,ఎంపీఓ వివిఎస్ శాస్త్రి,పంచాయతీ కార్యదర్శి,గ్రామ పంచాయతీ సిబ్బంది,పాఠశాల సిబ్బంది ఉన్నారు.

# ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు పెంచడమే అంతిమ లక్ష్యం

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు పెంచడమే అంతిమ లక్ష్యంగా విద్యాశాఖ పని చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో విద్యాశాఖపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి సంబంధిత అధికారులతో శుక్రవారం సమీక్షించారు.విద్యార్థులకు ఏకరూప దుస్తులు,పాఠ్య పుస్తకాల పంపిణీ,ఎఫ్.ఆర్.ఎస్. అమలు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అభివృద్ధి పనులు, ఎఫ్.ఎల్.ఎన్. పురోగతి తదితర అంశాలపై కలెక్టర్ చర్చించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ విద్యాశాఖపై ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తుందని, మౌళిక సదుపాయాల కల్పన, హెచ్ఆర్ పై పెట్టే ఖర్చుకు తగిన ఫలితం సాధించేలా పని చేయాలని,ప్రభుత్వ పాఠశాలల్లో చేరిన పిల్లలకు మంచి విద్యా ప్రమాణాలు అందాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు పంపిణీ చేసిన ఏకరూప దుస్తులు,పాఠ్య పుస్తకాల వివరాలను ఆన్ లైన్ లో అప్ డేట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జూలై 15 నాటికి ప్రతి విద్యార్థికి రెండవ జత దుస్తులు, పాఠ్య పుస్తకాల పంపిణీ పూర్తి చేసి వివరాలు అప్ డేట్ చేయాలని అన్నారు. పాఠశాలల తనిఖీ సమయంలో విద్యార్థులు యూనిఫామ్ వేసుకోని పక్షంలో చర్యలు తీసుకుంటామని అన్నారు.పాఠశాలలో కొత్తగా చేరిన పిల్లలకు అవసరమైన వర్క్ బుక్స్, టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్ పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. మండలాల వారీగా ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాల ఇండెంట్, ఇప్పటి వరకు మనం చేసిన పంపిణీ వివరాలు స్పష్టంగా నివేదిక అందించాలని కలెక్టర్ తెలిపారు.పాఠశాలలో చేపట్టిన ఎన్రోల్ మెంట్,మౌళిక వసతుల కల్పన వివరాలు యూ.డి.ఐ.ఎస్.ఈ. లో మండల విద్యా శాఖ అధికారులు అప్ డేట్ చేయాలని అన్నారు. మండలాల వారీగా విద్యార్థులకు అవసరమైన బర్త్ సర్టిఫికేట్, ఆధార్ కార్డు అప్ డేట్ యుద్ధ ప్రాతిపదికన చేసేందుకు సి.ఎస్.సి. ద్వారా క్యాంపు పెట్టాలని అన్నారు.జూలై 18 నుంచి మండల స్థాయిలో ఆధార్ అప్ డేట్ చేసేందుకు ప్రత్యేక క్యాంపులను ఏర్పాటు చేయాలని,ముందుగానే ఈ క్యాంపుల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించి, ప్రతి విద్యార్థికి తప్పనిసరిగా ఆధార్ కార్డు అప్ డేట్ అయ్యేలా చూడాలని అన్నారు. విద్యార్థులు పాఠశాలలకు 3 రోజులు రాని పక్షంలో పాఠశాల నుంచి ఫాలో అప్ చేయాలని అన్నారు. హెడ్ మాస్టర్ ప్రత్యేక చొరవ కారణంగా రాబోయే 7 రోజులలో ఎఫ్.ఆర్.ఎస్.గణనీయంగా పెరగాలని అన్నారు.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన మౌళిక వసతుల కల్పన పెండింగ్ పనులపై రిపోర్ట్ అందించాలని అన్నారు.పాఠశాలలో జరిగిన అభివృద్ధి పనులను పరిశీలించి పనులు పూర్తయినట్లు హెడ్ మాస్టర్,ఎస్.ఎం.సి. చైర్మన్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సంతకాలు పెడితేనే పూర్తి స్థాయిలో చెల్లింపులు జరుగుతాయని అన్నారు.పాఠశాలలో పెండింగ్ ఉన్న మైనర్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి విద్యార్థికి విద్యా ప్రమాణాలు పెంచడమే అంతిమ లక్ష్యంగా పని చేయాలని అన్నారు. కాంప్లెక్స్ హెడ్మాస్టర్ తన పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలను రెగ్యులర్ గా తనిఖీ చేస్తూ అవసరమైన ఫీడ్ బ్యాక్ అందించాలని అన్నారు. ప్రతి నెల కాంప్లెక్స్ పరిధిలో విద్యా ప్రమాణాలు మెరుగుదలపై సమీక్షలు జరగాలని, దీనికి ప్రత్యేకంగా కలెక్టర్, అదనపు కలెక్టర్, జిల్లా ఉన్నతాధికారులు హాజరవుతారని తెలిపారు. పిల్లలు వర్క్ బుక్ ఉపయో గిస్తున్నారా లేదు చూడాలని అన్నారు. పిల్లలకు తెలుగు, ఆంగ్లం చదవడం, రాయడం, అర్థం చేసుకోవడం రావాలని, అదే విధంగా బేసిక్ మ్యాథ్స్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ తెలిపారు. రాబోయే మూడు నెలల పాటు యుద్ధ ప్రాతిపదికన 3వ తరగతి నుంచి 5వ తరగతి విద్యార్థులకు పదాలు చదవడం స్కిల్ పెంచడంపై శ్రద్ధ పెట్టాలని అన్నారు.ఎఫ్.ఎల్.ఎన్. క్రింద ఖమ్మం జిల్లాలో పాఠశాలల్లో విజయవంతంగా అమలు చేసి బెస్ట్ ప్రాక్టీసెస్ డాక్యుమెంట్ చేస్తూ డిసెంబర్ నాటికి బుక్ తయారు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి భవిత సెంటర్ లో అవసరమైన కనీస వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.సత్యనారాయణ ,సీఎంఓ రాజశేఖర్, ఈఈ ఆర్ అండ్ బీ ఎం. పవార్, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# సఫాయిల సేవలకు సలాం... డాక్టర్ మట్టా






**సత్తుపల్లి జూలై11(ప్రజా జ్యోతి):** మున్సిపాలిటీ 100 రోజుల ప్రణాళికలో భాగంగా శుక్రవారం పారిశుద్ధ్య కార్మికులకు ఉచిత వైద్య శిబిరాన్ని మున్సిపల్ కమిషనర్ నరసింహ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి విశిష్టాఅతిథిగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాజరైనారు. ఈసందర్భంగా ఉచిత మెడికల్ క్యాంపును ఆయన ప్రారంభించారు. అనంతరం పలువురు పారిశుద్ధ్య సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేని అని, వారికి ఎన్ని సేవలు చేసినా, ఎన్నో ప్రయోజనాలు కల్పించినా చాలా తక్కువే అన్నారు. వారికోసం ప్రతి నెల వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి, వారి ఆరోగ్య పరిస్థితులపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పట్టణ పరిశుభ్రత కోసం సిబ్బందిని పెంచామని, నిధులు కూడా తెప్పించామని, ఎక్కడా అభివృద్ధికి లోటు లేకుండా ఉందని తెలియజేశారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పడిన తర్వాత అభివృద్ధి ధ్యేయంగా నిరుపేదల అభివృద్ధిగా, రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి సాఫీగా నడిపిస్తున్నారని అన్నారు. పట్టణంలో గాని, పారిశుద్ధ్య కార్మికులకు గాని ఎటువంటి ఇబ్బందులు ఉన్నా కమిషనర్ కు, ప్రజా ప్రతినిధులకు తెలియజేసి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ వో తలారి సీతారాం, గంగారం పిహెచ్సి వైద్యులు అవినాష్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనందబాబు, తోట సుజలా రాణి, చల్లగుండ్ల నరసింహారావు, గాదె చెన్నారావు, కమల్ పాషా, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రాంతీయ ఇంటెలిజెన్స్ అధికారి రామోజీ రమేష్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక ప్రాంతీయ ఇంటెలిజెన్స్ అధికారి (ఉమ్మడి ఖమ్మం జిల్లా) రామోజీ రమేష్, శుక్రవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇంటెలిజెన్స్ డిఎస్పీ యు. వెంకన్నబాబు, డీఎస్పీ ఇంటిలిజెన్స్ భద్రాద్రి కొత్తగూడెం, సిహెచ్. శ్రీనివాసరావు, వై.వి. ప్రసాద్ జోనల్ ఇన్స్పెక్టర్స్ ఖమ్మం, హరి సింగ్ జడ్ఎస్ఐ భద్రాద్రి కొత్తగూడెం, ఎం. శ్రీనివాసరావు ఏఎస్ఐ, విజయ్, హెచ్ సి తదితరులు వున్నారు.

## కాంగ్రెస్ జిల్లా ఇంచార్జ్ వంశీ చంద్ రెడ్డిని కలిసిన తుమ్మలపల్లి రమేష్



**తల్లాడ, జూలై 11 (ప్రజా జ్యోతి ):** కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా ఇంచార్జ్ వంశీ చంద్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల నాయకులు తుమ్మలపల్లి రమేష్ కలిశారు. శుక్రవారం ఖమ్మంలోని పార్టీ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తో పాటు రమేష్ ఆయనను కలిసి పలు విషయాలు చర్చించారు. జిల్లాకు తొలిసారిగా వచ్చిన ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలో అన్ని స్థానాలు గెలిచే విధంగా కార్యకర్తలు సైనికుళ్ళ పని చేయాలని ఆయనను కలిసిన నాయకులకు సూచించారు.

## రైతు సంఘం ఆధ్వర్యంలో వైరా రిజర్వాయర్ రూప శిల్పి మీర్ అలీ నవాజ్ జంగ్ బహదుర్ జయంతి

- ప్రాధాన్యత క్రమంలో సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయాలి
- వైరా రిజర్వాయర్ ఆయకట్టు లో వరి నాట్లు కు సాగు నీరు విడుదల చేయాలి
- బొంతు రాంబాబు రైతు సంఘం జిల్లా కార్యదర్శి
- ఇరిగేషన్ అధికారులకు వినతి

**వైరా జూలై 11 ప్రజాజ్యోతి :** ప్రాధాన్యత క్రమంలో సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. శుక్రవారం వైరా రిజర్వాయర్ రూప శిల్పి మీర్ అలీ నవాజ్ జంగ్ బహదుర్ 148 జయంతి సందర్భంగా తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్ లో రైతులు మీర్ అలీ నవాజ్ జంగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ వైరా రిజర్వాయర్ ఆయకట్టు లో వరి నాట్లుకు అవసరమైన సాగు నీరు విడుదల చేయాలి అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏడు లక్షల ఎకరాల సాగునీటి అవకాశం ఉన్న సీతారాం ప్రాజెక్ట్ రాష్ట్ర ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత క్రమంలో నిధులు కేటాయించి సత్వరమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు 100 సంవత్సరాల నాడే రైతులు అవసరాలు నిమిత్తం త్రాగునీటి అవసరాల నిమిత్తం మీరాలి నవాజ్జన్ హైదరాబాద్ సంస్థానంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన సాగునీటి ప్రాజెక్టులు నిర్మించి తెలంగాణ కాటన్ గా పేరు గాంచారని అన్నారు సీతారామ వైరా రిజర్వాయర్ అనుసంధానం రాజీవ్ లింకు కెనాల్ ద్వారా సంవత్సర కాలమైన గోదావరి జలాలు రాలేదని ప్రత్యామ్నాయ మార్గాల్లో గోదావరి జలాలను వైరా రిజర్వాయర్ కు తరలించాలని కోరారు. పట్టణ కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు, జిల్లా కమిటీ సభ్యులు బాణాల శ్రీనివాసరావు మాట్లాడుతూ వైరా రిజర్వాయర్ లో 17 అడుగుల నీటిమట్టం ఉందని, కృష్ణా పరివాహక ప్రాంతాల్లో సమృద్ధిగా వరద నీరు వస్తుందని వైరా రిజర్వాయర్ ఆయకట్టు లో వరి సాగు దము చేసి వడ్లు చలే విధానం ఎక్కువ ఉందని వెంటనే సాగు నీరు పూర్తిస్థాయిలో అందించాలి అని కోరారు, అనంతరం ఇరిగేషన్ అధికారులు కు ప్రదర్శన గా వెళ్ళి వినితి పత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో, పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు, పైడిపల్లి సాంబశివరావు, సంక్రాంతి నర్సయ్య, కురుకుంట్ల శ్రీనివాసరావు, హరి వెంకటేశ్వరరావు, సంక్రాంతి పురుషోత్తం, చింత నిప్పు చంద్రరావు, నల్లమల కోటేశ్వరరావు, వడ్లమూడి మధు , పాసంగులపాటి చలపతిరావు, మాడపాటి వెంకట్, మాడపాటి రామారావు, మచ్చా కృష్ణ మూర్తి, కామినేని రవి, చిత్తారు మురళి, యనమద్ది రామకృష్ణ, అమరనేని కృష్ణ, గోడ్ల లక్ష్మయ్య, మేదురి కృష్ణ మూర్తి, శీలం శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మానవ మనుగడకు మొక్కలు జీవనాధారం: ఎస్ ఐ .అశోక్



**సత్తుపల్లి జూలై11(ప్రజా జ్యోతి) :** గుడిపాడు రోడ్డులో గల త్రివేణి పాఠశాలలో శుక్రవారం వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా త్రివేణి పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సత్తుపల్లి ఎస్ ఐ అశోక్ విచ్చేసి, పాఠశాల ఆవరణలో విద్యార్థుల తో కలిసి మొక్కలు నాటారు. ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో మొక్కలు పెంపకం ఎంతో ప్రాముఖ్యత గలదని, ప్రతి విద్యార్థి విధిగా మొక్కలను నాటి సంరక్షించాలని తెలిపారు. మానవ మనుగడకు మొక్కలు కీలకమైనవని, అంతరించిపోతున్న అడవులను కాపాడటం, పచ్చదనాన్ని పెంచటం, ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని, పుట్టినరోజుకు, ప్రత్యేకమైన రోజుకు ఓ మొక్కని గుర్తుగా నాటి, సంరక్షిస్తే మన ప్రాణవాయువుకి ఇబ్బంది ఉండదని అన్నారు. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాల ప్రిన్సిపాల్ సరిత, క్యాంపస్ ఇంచార్జ్ వంశీ, వైస్–ప్రిన్సిపాల్ పద్మ హైస్కూల్ ఇన్ చార్జ్ ఫవన్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. హరితా హారం సందర్భంగా పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, సి.ఆర్.జ్. మురళి కృష్ణ, విద్యార్థిని విదార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

## త్రివేణి లో వరల్డ్ పాపులేషన్ డే అవగాహన కార్యక్రమం





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ప్రపంచ జనాభా దినోత్సవంను ఈరోజు త్రివేణి స్కూల్లో విద్యార్థిని విద్యార్థుల మధ్య ఘనంగా నిర్వహించారు. జనాభా పెరగటం పట్ల ప్రజలు ఎదుర్కొంటున్న మరియు ఎదుర్కోబోతున్న సమస్యలను వాటి పరిష్కారాల గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించిత్రివేణి డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూప్రపంచ జనాభా దినోత్సవం ద్వారా, ఐక్యరాజ్యసమితి జనాభా సంబంధిత సవాళ్లను పరిష్కరించడం, స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహించడం యొక్క ప్రపంచ ప్రాముఖ్యతను హైలైట్ చేయాలని కోరుకుంటుంది. కాలక్రమేణా, ప్రపంచ జనాభా దినోత్సవం దృష్టి జనాభా వృద్ధి నుండి మాతృ ఆరోగ్యం, పిల్లల సంక్షేమం, కుటుంబ నియంత్రణ వంటి విస్తృత సమస్యల వైపు మళ్లింది. మానవ హక్కులు, ముఖ్యంగా పునరుత్పత్తి హక్కులు, ఎంపికల గురించి మాట్లాడటానికి ప్రపంచ జనాభా దినోత్సవం ఒక వేదికగా మారింది అని తెలియజేశారు. ప్రపంచవ్యాప్తంగా జనాభాకు సంబంధించిన అంశాలపై అవగాహన పెంచడానికి ప్రతి సంవత్సరం జూలై 11న ప్రపంచ జనాభా దినోత్సవంను జరుపుకుంటారు. ప్రపంచ జనాభా 1987 జూలై 11న 5 బిలియన్లకు చేరుకున్న రోజును 'ఫైవ్ బిలియన్ డే'గా గుర్తించారు. ఈ సంఘటన నుంచి స్ఫూర్తి పొంది, ప్రపంచ బ్యాంక్‌లో సీనియర్ డెమోగ్రాఫర్ అయిన డాక్టర్ కె.సి. జకారియా ఈ సందర్భాన్ని ప్రపంచ జనాభా దినోత్సవంగా గుర్తించాలని ప్రతిపాదించారు అని ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ తెలియజేశారు. ఈ సందర్భంగా స్కూల్ లోని విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ మరియు డ్రాయింగ్ కాంపిటీషన్లను నిర్వహించారు పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ,ముస్తఫా మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శ్రీ కృష్ణ ప్రసాద్ స్కూల్ విద్యార్థులకు వైద్య పరీక్షలు





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక విద్యార్థులు ఆరోగ్యవంతంగా వుంటేనే ఉన్నత చదువులలో రాణించడానికి సాధ్యమవుతుందని కెపియం స్కూల్ చైర్ పర్సన్ నిష్ఠాశర్మ అన్నారు.స్కూల్ చైర్ పర్సన్ చొరవ తీసుకుని పేద విద్యార్థులకు వైద్య సమస్యలు రాకుండా, రోగాల బారిన పడకుండా పాఠశాలలో ముందస్తుగా వైద్య పరీక్షలు నిర్వహించాలనే సంకల్పంతో గురువారం మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. ప్రముఖ వైద్యనిపుణులు డా. బి. స్వర్ణ కుమారి, డాక్టర్ కె. రాజశేఖర్ గౌడ్,డా.పరుచూరి వెంకటేశ్వర్రా వు,డా.బి. సీతారాం,డాక్టర్ కె. శ్రీధర్ గౌడ్,డా.జి. భార్గవ్, డాక్టర్ ఎం.నాగే శ్వర్ రావు, డాక్టర్ సోహైల్,డాక్టర్ ఎన్. వేణు మాధవరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు న్యూరాలజీ,గైనకాలజీ,పీడియాట్రిక్స్,కంటి, దంత, గుండెకు సంబంధమైన వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది.విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి దృష్టిలోపం,కంటి సమస్యలు న్నట్లు గుర్తించిన విద్యార్థులందరికీ మరోసారి కంటి పరీక్షలు నిర్వహిస్తామని వైద్యులు వెల్లడించారు.విద్యార్థులు ఎత్తుకు తగ్గట్టు బరువు ఉండాలని,ప్రతి ఒక్కరూ పౌష్టికా హారం తీసుకోవాలని సూచించారు.పౌష్టికాహారం లోపం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలపై విద్యార్థులకు వైద్యులు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, నర్సయ్య, ఆర్ ఐ కామరాజు , ప్రిన్సిపల్ శ్రీనివాస్ రాజు పాల్గొన్నారు.

# జమ్మిబండ నారాయణ పాఠశాలలో వన మహోత్సవ కార్యక్రమం






**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటుగా జమ్మిబండ నారాయణ పాఠశాలలో వన మహోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్కిల్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ హాజరై విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు.ప్రకృతిని పరిరక్షించండి భవిష్యత్తును నిర్మించండి అనే సందేశాన్ని అందించారు.ఈ సందర్భంగా డీజీమ్ రమణ రెడ్డి , ఏ జి యం రామ్‌కీ , ఆర్ ఐ క్రాంతి ,కోఆర్డినేటర్ లు ప్రవీణ్ ,వినోద ,నీలిమ ,ప్రిన్సిపాల్ రేఖ , ఏ ఓ నరసింహ రావు , ఉపాధ్యాయులు ,తల్లితండ్రులు పాల్గొన్నారు.పాఠశాల విద్యార్థులు ప్రకృతిని పరిరక్షించు జీవాన్ని సంరక్షించు అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించి సమాజంలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు . విద్యార్థులు , సిబ్బంది పచ్చని భూమి కోసం కృషి చేస్తామని ప్రమాణం చేశారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు చేయాలి

- జిల్లా ఓబీసీ కాంగ్రెస్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్లో జిల్లా ఓబీసీ కాంగ్రెస్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ లకు 42% రిజర్వేషన్న్లు స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు చేయాలని ఆర్డినెన్స్ ను తీసొచ్చిన సందర్భంగా స్వీట్స్ పంచిపెట్టి ఘనంగా సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజి ఏఐసిసి కార్యదర్శి సిడబ్ల్యూసి శాశ్వత సభ్యులు,మాజి శాసనసభ సభ్యులు చల్లా వంశీచంద్ రెడ్డి , జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్రబీసీ పక్షపాతిగా 42 శాతాన్ని ప్రకటించి రేపు స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీలకు తగిన ప్రాధాన్యత కల్పించాలని సదుద్దేశంతో నిన్న మంత్రివర్గ సమావేశంలో 42 శాతాన్ని అమ్మలు కచ్చితంగా చేయాలని ఆర్డినెన్స్ ను తీసుకొచ్చి మీసేవ పక్షాన కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు పనిచేస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు కాంగ్రెస్ పార్టీ అంటేనే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడుతుందని దాంట్లో భాగంగానే ఈరోజు బీసీలకు 42 శాతం స్థానిక సంస్థ ఎన్నికల్లో చోటు కల్పించడం అంటే ఇది దేశం లోనే చరిత్రగా మారింది మారుతుందని సందర్భంగా తెలియజేసినారు.కార్యక్రమంలో నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మహ్మద్ జావేద్,మాజి శాసనమండలి సభ్యులు బాలసాని లక్ష్మీనారా యణ, పోట్ల నాగేశ్వరరావు, సా ధు రమేష్ రెడ్డి,రాష్ట్ర ఓబీసీ సెల్ నా యకులు హారికా నాయుడు, ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, ఐ యన్ టి యు సి అధ్యక్షులు కొత్తా సీతారాములు, జిల్లా ఎస్ సి సెల్ అధ్యక్షులు బొడ్డు బొం దయ్య, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు స య్యద్ గౌస్,నగర ఓబీసీ సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, జిల్లా ఓబీసీ సెల్ నా యకులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, కా ర్పొరే టర్ రాపర్తి శరత్,అంజనీ కుమా ర్, బోయిన వేణు, నాయకులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% బీసీ రిజర్వేషన్లపై హర్షం వ్యక్తం

- రాష్ట్ర యువజన నాయకుడు జెర్రిపోతుల అంజలి



**నేలకొండపల్లి, జూలై 11 ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి లకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ ఆర్డినెన్స్ తీసుకోని రావాలని నిర్ణయం తీసుకోవడం పట్ల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకుడు. జెర్రిపోతుల అంజలి శుక్రవారం ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.బిసి వర్గాల ఆత్మ గౌరవాన్ని, సామాజిక న్యాయం అందించే చారిత్రాత్మక నిర్ణయామన్నారు. ఎంతో కాలంగా బిసి లు ఎదురుచూస్తున్నా ప్రాతినిధ్యం ఇప్పుడు న్యాయబద్ధంగా సమకూరుతుందన్నారు. పాలన వ్యవస్థలో బీసీలకు నైతికంగా రాజకీయంగా తగిన స్థానాన్ని కల్పించడంలో ఈ నిర్ణయం మైలురాయిగా నిలిచిపోతుందన్నారు. బీసీ సామాజిక వర్గాలు రాష్ట్రంలో అధిక శాతం ఉన్నప్పటికీ స్థానిక సంస్థల్లో వారికి తగిన ప్రాతినిధ్యం ఇప్పటిదాకా లభించలేదన్నారు. ఈ దశలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల వేలాదిమంది బీసీ ప్రజాప్రతినిధులకు అవకాశం లభించనుందన్నారు. బీసీల అభ్యున్నతికి అనగారిన వర్గాల సామాజిక అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు సరైన అవకాశాలు కల్పించేందుకు ఈ నిర్ణయం ఎంతో మేలు చేస్తుందన్నారు.బీసీలకు రిజర్వేషన్లు చట్టబద్ధం చేసిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర మంత్రివర్గానికి మరియు ఎమ్మెల్యే లకు ధన్యవాదాలు తెలియజేశారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**నేలకొండపల్లి, జులై 11 ప్రజా జ్యోతి :** కళ్యాణ లక్ష్మి పేదవారికి వరమని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు పేర్కొన్నారు. మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన లబ్దిదారులకు శుక్రవారం తాసిల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు.ఆయన మాట్లాడారు...మంత్రి శ్రీనివాసరెడ్డి చొరవ తో అనేక మందికి ముఖ్యమంత్రి కళ్యాణ లక్ష్మి చెక్కులు అందిస్తున్నట్లు తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలి పించాలని సూచించారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు నిర్మాణాలను శర వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ వల్లాల రాధాకృష్ణమూర్తి, సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, పృద్వి, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# నేడు విద్యుత్ కు అంతరాయం



**నేలకొండపల్లి, జూలై 11 ప్రజా జ్యోతి :** మండలం లో విద్యుత్ సరఫరాకు శనివారం అంతరాయం కలుగుతుందని నేలకొండపల్లి విద్యుత్ శాఖ ఏఈ కె.రామారావు పేర్కొన్నారు. శుక్రవారం తన చాంబర్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు... మండలం లోని కొత్తకొత్తూరు సబ్ స్టేష న్ లో మరమ్మతులు, మరియు చెట్ల కొమ్మలు తొలిగించేందుకు విద్యుత్ సరఫరా ను నిలిపివేయన్నట్లు తెలిపారు. నేలకొండపల్లి, కొత్తకొత్తూరు, తిరుమలా పురం, పాత కొత్తూరు, పైనంపల్లి, బోదులబండ, రామచంద్రాపురం, అనంతనగర్, కోరట్లగూడెం గ్రామాలలో విద్యుత్ సరఫరా ను నిలిపివేయనున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి, మధ్యాహ్నం 1 గంట వరకు అంతరాయం కలుగుతుందని పేర్కొన్నారు. కావునా వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని కోరారు.

# ప్రకృతిని పరిరక్షించు జీవాన్ని సంరక్షించు




**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి :** స్థానిక పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటుగా, కవిరాజునగర్ నారాయణ పాఠశాలలో వన మహోత్సవం కార్యక్రమానికి హార్టికల్చర్ ఆఫీసర్ ఖమ్మం మున్సిపల్ బెల్లం రాధిక , 11వ డివిజన్ కార్పొరేటర్ సరిపూడీ రమాదేవి – సతీష్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ యం.శ్రీనివాసరావు ,సానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ లు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు.పాఠశాల విద్యార్థులు ప్రకృతిని పరిరక్షించు జీవాన్ని సంరక్షించు అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించి సమాజంలో పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కల్పించారు . ఈ సందర్భంగా డీ.జి.ఎమ్ రమణ రెడ్డి , ఏ.జి.ఎమ్ ఎస్ .రామ్‌కీ , ఆర్.ఐ యం.క్రాంతి ,కోఆర్డినేటర్లు ప్రవీణ్ ,వినోద ,నీలిమ , ప్రిన్సిపాల్ అమలోద్భవి,ఏ.ఓ నాగేశ్వరరావు ,ఉపాధ్యని ఉపాధ్యాయులు, తల్లితండ్రులు పాల్గొని మొక్కల నాటడం లో భాగస్వామ్యం అయ్యారు.

# తిరుమలాయపాలెం ప్రభుత్వ ఆసుపత్రి కాయకల్ప అవార్డుకు ఎంపిక

- ఆనందాన్ని వ్యక్తం చేసిన మెడికల్ సూపర్‌ండెంట్ డాక్టర్ కృపా ఉషా శ్రీ




**తిరుమలాయపాలెం, జూలై 11, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండలం కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రికి మెరుగైన సేవలు అందించినందుకు గాను జాతీయ ఆరోగ్య మిషన్ ఆధ్వ ర్యంలో ఇచ్చే కాయకల్ప అవార్డుకి ఎంపికైనందుకు చాలా సంతోషంగా ఉందని డాక్టర్ కృపారాణి సంతో షాన్ని వ్యక్తపరిచారు. జాతీయ ఆరోగ్య మిషన్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంయుక్త ఆధ్వర్యంలో అందజేసే కాయకల్ప అవార్డు తిరుమలాయ పాలెం వైద్య విధానా పరిషత్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పి హెచ్ సి) కు దక్కింది. ఉత్తమ వైద్య సేవలతో పాటు సూచి శుభ్రతలో ఉత్తమ ప్రమాణాలు పాటించే ప్రభుత్వ ఆసుపత్రులకు ఈ అవార్డును అందజేస్తారు. ప్రభుత్వ ఆసుపత్రుల లో స్వచ్ఛత, రోగులకు మెరుగైన సేవలు, అందు తున్న సదుపాయాలు, బయో మెడికల్ వేస్టేజ్ నిర్వహణ, ఇన్ఫెక్షన్స్ సోకకుం డా తీసుకుంటున్న జాగ్రత్తలు, పారిశు ధ్యం, రికార్డుల నమోదు, ప్రభుత్వ హాస్పిటల్స్ లో సిబ్బంది పనితీరు, మెరుగైన వైద్య సేవలు అనే తదితర అంశాలు పరిగణలోకి తీసుకొని జాతీయ ఆరోగ్య మిషన్ బృందం స్కోరింగ్ ఇస్తుంది. ఈ అంశాల్లో ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కాయకల్ప అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందని మున్ముందు ఇంకా మెరుగైన సేవలు అందిస్తూ మండలంలో ప్రైవేటు హాస్పిటల్స్ దీటుగా మా ప్రభుత్వ ఆస్ప టల్ ఇంకా మెరుగైన సేవలు అంది స్తుందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా జాతీయ అవార్డు మా తిరుమలాయ పాలెం ప్రభుత్వ హాస్పటల్కు దక్కటం చాలా సంతోషంగా ఉందని డాక్టర్ కృపాఉషా శ్రీ తమ సంతో షాన్ని వ్యక్త చేశారు.

# సాగర్ నీళ్లు ఇచ్చి రైతులను ఆదుకోవాలి

- పసుమర్తి చందర్రావు



**కల్లూరు జూలై 11(ప్రజా జ్యోతి ):** ఖమ్మం జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ కమిటీ సభ్యులు పసుమర్తి చందర్రావు అధ్యక్షతన రైతు పక్షం ఆధ్వర్యంలో పత్రికా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా పసుమర్తి రైతుల పక్షాన మాట్లాడుతూ కల్లూరు మండల రైతులు వర్షాన్ని నమ్ముకొని రెండు వారాలు ముందుగా దుక్కులు దున్నుకొని కరివేత చల్లగా వర్షాలు లేక నాగార్జునసాగర్ కాలవ ఆయకట్టున ఉన్న రైతుల వరి పొలాలు ఎండిపోతున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిగా తుమ్మల నాగేశ్వరరావు ప్రమాణస్వీకారం చేసిన తర్వాత తెలంగాణ రాష్ట్ర రైతులకు కాంగ్రెస్ పార్టీ రెండు లక్షల రైతు రుణమాఫీ, సన్నరకం వరి ధాన్యానికి క్వింటాకు 500 బోనస్,రైతుబంధు ఇలా చాలా రకాలుగా రైతులకు మేలు చేసారని ఖమ్మం జిల్లాలోనే వరి ఎక్కువగా పండించే కల్లూరు మండలంలో సుమారు 33 వేల ఎకరాలు(ఇందులో 80% వరి పండించే రైతులే అధికం) ఇప్పుడు నీళ్లు లేక వరి పొలాలు ఎండిపోయే పరిస్థితిలో ఉన్నాయని రైతులకు ఇంత మేలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతుల వరి పొలాలు ఎండిపోకుండా ఉండాలని స్థానిక శాసన సభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్,తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,స్థానిక మండలం నివాసి తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకి పత్రిక ముఖంగా నాగార్జునసాగర్ ఎడమ కాలువకు నీళ్లు వదిలాలని రైతుల పక్షాన విన్నవించుకుంటూ అలానే కల్లూరు మండలంలో రైతులు యూరియా కొరతతో కొంతమేర ఆవేదనకు గురవుతున్న నేపథ్యంలో రైతులకు సరిపడా యూరియాను కూడా అందుబాటులో ఉంచాలని పత్రికా సమావేశం లో రైతుల పక్షాన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి విజ్ఞప్తి చేసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో కల్లూరు మాజీ జెడ్పిటిసి షేక్ యాకూబ్ అలీ, కల్లూరు మాజీ సర్పంచ్ బంకా బాబు,నాగార్జునసాగర్ ఆయకట్టు రైతులు కళ్యాణ వెంకటేశ్వరరావు, తుమ్మలపల్లి వెంగళరావు,సత్తెనపల్లి చిన్నకన్నయ్య,యాస శ్రీకాంత్,కుసునూరు బాల నాగేశ్వరరావు,జక్కంపూడి కిషోర్,గుండ్ల రవీంద్ర,కిష్టంశెట్టి కొండలు, అబ్బూరి శ్రీను,షేక్ మైబు, మారబోయిన శ్రీను,దొంగల కృష్ణ,కర్నాటి పిచ్చిరెడ్డి,దాసరి వెంకటేశ్వరరావు,షేక్ యూసుబ్,కుంచాల గురువయ్య తదితర రైతులు పాల్గొన్నారు.

# తల్లాడ మండల రైతుల పంటలకు నిరందించాలని మంత్రికి విన్నవించాం



**తల్లాడ, జులై 11 (ప్రజా జ్యోతి ) :** తల్లాడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ ఆదేశాల మేరకు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఈ సంవత్సరంలో సకాలంలో వర్షాలు కురవకపోవడం వలన తల్లాడ మండలంలో నారు పోసుకున్న గ్రామాలు మల్సూర్ తండా బిల్లుపాడు, వెంకటగిరి, మిట్టపల్లి, గొల్లగూడెం రైతులు అనేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న కారణంగా ఎమ్మెల్యే ద్వారా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు సీతారాం ప్రాజెక్టు ద్వారా వచ్చే నీళ్లను వీలైనంత త్వరగా విడుదల చేసి పోసిన నారు పంటలను సకాలంలో కాపాడాలని విన్నవించామన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి , కిసాన్ సెల్ అధ్యక్షులు ఎర్రి కృష్ణారావు, ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి కిరణ్ కుమార్, మూకర ప్రసాద్, భూక్య అంజయ్య, దుగ్గిదేవర రవీంద్ర పాల్గొన్నారు.

# సిపిఐ మండల మహాసభను జయప్రదం చేయండి

- సిపిఐ మండల కార్యదర్శి బత్తుల రాధాకృష్ణ



**తిరుమలాయపాలెం, జూలై 11, ప్రజా జ్యోతి :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తిరుమలాయపాలెం మండల మహాసభను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి బత్తుల రాధాకృష్ణ అన్నారు. మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో శనివారం ఉదయం 9 గంటలకు మండల మహాసభ నిర్వహించబడుతుందని ఈ మండల మహాసభకు కొక్కిరేణి గ్రామం అంతా ముస్తాబయింది ఎర్ర తోరణాలతో గ్రామం స్వాగతం పలుకుతుంది. అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కునంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, రాష్ట్ర రైతు సంఘం నాయకులు మహమ్మద్ మౌలానా, జిల్లా కార్యవర్గ సభ్యులు దండి సురేష్, జిల్లా కార్యవర్గ సమితి సభ్యులు దంతాల బాలరాజు, చీమ రామకృష్ణ, ఇంటూరి వెంకటేశ్వర్లు, చావా వెంకట్రావు, జిల్లా మండల ముఖ్య నాయకులు పాల్గొంటారని మండల భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల నాయకులు కార్యకర్తలు సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# కేంద్ర మంత్రి శ్రీ బండి సంజయ్ జన్మదిన శుభాకాంక్షలు

- మండల శాఖ అధ్యక్షుడు సుధాకర్



**నేలకొండపల్లి, జూలై 11 ప్రజా జ్యోతి :** నేలకొండపల్లి మండల కేంద్రంలో, కేంద్ర హోం సహాయ శాఖ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ కు బిజెపి నేలకొండపల్లి మండల బిజెపి నాయకులు, హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మండల నాయకుడు సుధాకర్ మాట్లాడుతూ,బండి సంజయ్ కార్యకర్త స్థాయి నుండి అంచలంచలుగా ఎదిగారని సుధాకర్ అన్నారు.నిత్యం పార్టీ సిద్ధాంత కోసం, పార్టీ ఏ బాధ్యత ఇచ్చిన క్రమ శిక్షణ నిబద్ధత తో పనిచేసారని అన్నారు.వారు రాష్ట్ర అధ్యక్షులుగా ఉన్నప్పుడు ప్రజా సంగ్రామ యాత్ర తో ప్రజల్లోకి వెళ్లి, గ్రామ గ్రామ బిజెపి ని బలోపేతం చేసారని అన్నారు. పార్టీ లో నేటి యువతరానికి ఆదర్శమని, నిత్యం ప్రజల సమస్యలపై పోరాటం చేసిన నాయకుడని, హిందు సంరక్షకుడని అన్నారు.కష్టపడి పని చేస్తే బిజెపి లో ప్రత్యేక గుర్తింపు ఉంటుంది అనడానికి బండి సంజయ్ నిదర్శనమని అన్నారు.అదేవిదంగా వారు ఆయురారోగ్యాలతో ప్రజా సేవలో నిత్యం కొనసాగాలని కోరారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బాజా రామకృష్ణ, మండల నాయకులు మన్నే రాధాకృష్ణ, యువ మోర్చా మండల కన్వీనర్ తంగేళ్ళ సతీష్, పట్టణ కన్వీనర్ ఎలిగేటి గిరి, మండల నాయకులు పిట్టల సూరిబాబు, దేశబోయిన వేణుబాబు, కందరబోయిన గోపి తదితరులు పాల్గొన్నారు.

# హెచ్. టి.విద్యుత్ వినియోగదారుల సదస్సు



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి :** శుక్రవారం హెచ్ టి విద్యుత్ వినియోగదరుల సదసు ను టీజీఎన్ పీడీసీఎల్ గెస్ట్ హౌస్ నందు టీజీఎన్ పీడీసీఎల్ పర్యవేక్షన ఇంజనీర్ ఇనుగుర్తి శ్రీనివాసా చారీ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది, ఈ సదస్సు లో నూతనంగా ప్రవేశ పెట్టబోతున్న కె వి ఏ ఆర్ హెచ్ బిల్లింగ్ గురించి బాలాజీ ఏడిఇ అవగాహనా చేసినారు.ఈ కార్యక్రమంలో గ్రానైట్ అసోసియేషన్ ప్రతినిధులు వెంకట రెడ్డి, పారా నాగేశ్వరావు,నవభారత్ ఎనర్జి లిమిటెడ్, మాదారం డోలమైట్, ఇంకా అనేక హెచ్ టి వినియోగదారులు పాల్గొన్నారు. హెచ్ టి వినియోగదారుల సమస్యలు గురించి చర్చించి పరిష్కారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎస్ ఏ ఓ శ్రీధర్, డి ఇ లు రామారావు, నాగేశ్వరావు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగంగా పూర్తి చేయండి

- జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత



**బోనకల్, జులై 11, (ప్రజాజ్యోతి) :** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలని ఖమ్మం జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత అన్నారు. శుక్రవారం మండలంలోని కలకోట గ్రామ పంచాయతీనీ శుక్రవారం సందర్శించారు, లబ్ధిదారుల ఇంటికి వెళ్ళి ఇండ్ల మార్కింగ్ ను సుతారి మేస్త్రి సమ క్షంలో పలు సూచనలు సలహాలు తెలియజేశారు,ఇందిరమ్మ ఇంటి నిర్మాణా నికి సిమెంట్,ఇటుక గురించి ఆరా తీశారు,ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు,ఇంటి నిర్మాణం మొదలు పెట్టాక రూ.లక్ష అకౌంట్లో జమ అవుతుందని తెలియజేశారు,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఎప్పటికప్పుడు యాప్‌లో అప్‌లోడ్ చేయాలని అధికారులకు సూచించారు, ఎంపీఓ వివిఎస్ శాస్త్రి,పంచాయతీ కార్యదర్శి తలుపుల రాము ఉన్నారు.